TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 181 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.26.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## పద్మశ్రీ అవార్డులు ప్రకటించిన కేంద్రం

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాలను ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ఈ జాబితాలో దేశవ్యాప్తంగా మొత్తం 45 మందిని పద్మశ్రీ అవార్డులకు ఎంపిక చేశారు. వీరిలో ఇద్దరు తెలుగు ప్రముఖులు ఉండటం తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. తెలంగాణకు చెందిన మామిడి రామారెడ్డి, హైదరాబాద్‌లోని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు.

జంతు పోషణ, గ్రామీణ జీవనోపాధి మెరుగుపరచడంలో రామారెడ్డి చేసిన విశేష కృషికి ఈ పురస్కారం దక్కింది. అదేవిధంగా, జన్యు పరిశోధన రంగంలో డాక్టర్ తంగరాజ్ అందించిన సేవలకు గాను కేంద్రం ఆయన్ను పద్మశ్రీతో సత్కరించింది. ఈ ఏడాది వివిధ రంగాల్లో నిశ్శబ్దంగా సేవలు అందిస్తున్న పలువురిని పద్మశ్రీలకు ఎంపిక చేయడం గమనార్హం.

ఈ జాబితాలో కర్ణాటక నుంచి అంకె గౌడ (సాహిత్యం), తమిళనాడుకు చెందిన పుణ్యమూర్తి నటేశన్ (కళలు) వంటి వారు ఉన్నారు. సాహిత్యం, కళలు, సామాజిక సేవ, విజ్ఞానం వంటి విభిన్న రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వారికి దక్కిన ఈ గుర్తింపు భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.




ఎంపికైన వారి పూర్తి జాబితా

1. అంకె గౌడ
2. అర్మిడ ఫెర్నాండెజ్
3. భగవాన్‌దాస్ రాయికర్
4. భిక్ల్యా లదక్య దిండా
5. బ్రిజ్ లాల్ భట్
6. బుద్రి తాటి
7. చరణ్ హెంబ్రామ్
8. చిరంజి లాల్ యాదవ్
9. ధార్మిక్‌లాల్ చునిలాల్ పాండ్య
10. గఫ్రుద్దీన్ మెవాటి జోగి
11. హాలీ వార్
12. ఇందర్‌జిత్ సింగ్ సింధు
13. కె. పజనీవెల్
14. కైలాశ్ చంద్ర పంత్
15. ఖెమ్ రాజ్ సుంద్రియాల్
16. కొల్లక్కయిల్ దేవకి అమ్మ జి
17. కుమారస్వామి తంగరాజ్
18. మహేంద్ర కుమార్ మిశ్రా
19. మిర్ హాజీభాయ్ కసమ్‌భాయ్
20. మోహన్ నగర్
21. నరేష్ చంద్ర దేవ్ వర్మ
22. నీలేష్ వినోద్‌చంద్ర మండేవాలా
23. నూరుద్దీన్ అహ్మద్
24. ఒత్తువర్ తిరుత్తణి స్వామినాథన్
25. పద్మ గుర్మీత్
26. పోఖిలా లెక్తేపి
27. పుణ్యమూర్తి నటేశన్
28. ఆర్. కృష్ణన్
29. రఘుపత్ సింగ్
30. రఘువీర్ తుకారామ్ ఖేద్కర్
31. రాజస్తాపతి కలియప్ప గౌండర్
32. మామిడి రామారెడ్డి
33. రామచంద్ర గాడ్‌బోలే మరియు సునీత గాడ్‌బోలే
34. ఎస్. జి. సుశీలమ్మ
35. సంగ్యుసాంగ్ ఎస్ పోంగెనర్
36. షఫీ షౌక్
37. శ్రీరంగ్ దేవాబా లాడ్
38. శ్యామ్ సుందర్
39. సిమాంచల్ పాత్రో
40. సురేశ్ హనగవాడి
41. టగా రామ్ భీల్
42. తేచి గుబిన్
43. తిరువారూర్ భక్తవత్సలం
44. విశ్వ బంధు
45. యుమ్నమ్ జాత్రా సింగ్

## ‘ఓటర్ల దినోత్సవమే నాటకం- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ’- మమత తీవ్ర విమర్శలు



కోల్ కతా, అమృత్ తెలంగాణ: జాతీయ ఓటర్ల దినోత్సవం వేళ ఎన్నికల కమిషన్ తీరుపై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే ధ్వంసం చేస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారమంతా బీజేపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందని మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ధైర్యం చేస్తోందా?: మమత

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ‘దారుణమైన నాటకంగా అభివర్ణించిన ఆమె, ఈ సందర్భంలోనే ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. “బీజేపీ అనే తమ మాస్టర్ తరఫున ప్రతిపక్షాలను నలిపేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే కూల్చేస్తున్న ఎన్నికల కమిషన్, ఇంకా ఓటర్ల దినోత్సవం జరుపుకోవడానికి ధైర్యం చేస్తోందా?” అంటూ ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ప్రస్తుతం హిస్ మాస్టర్స్ వాయిస్?లా వ్యవహరిస్తోందని, ప్రజల ఓటు హక్కులను లాక్కునే పనిలో బిజీగా ఉందని మమతా ఆరోపించారు. “ప్రజల ఓటు హక్కులను హరిస్తూనే, ఓటర్ల దినోత్సవం అంటూ వేడుకలు జరపడం నిజంగా బాధాకరం. ఈ సంస్థ ప్రవర్తన నాకు తీవ్రంగా కలిచివేస్తోంది” అని ఆమె పేర్కొన్నారు.

ప్రజలను వేధిస్తున్నారు!

ప్రత్యేకంగా బంగాల్లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్?ఐఆర్) ప్రక్రియపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితాల సవరణను అత్యంత తొందరపాటు చర్యగా చేపడుతున్నారని, దీని వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని మమతా ఆరోపించారు. ప్రజల పేర్లు తొలగించడం, అనవసరమైన సాంకేతిక కారణాలు చూపిస్తూ ఓటు హక్కును నిరాకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. “లోపాల పేరుతో కొత్త కొత్త కారణాలు వెతుక్కుంటూ ప్రజలను వేధిస్తున్నారు. వారి ఎన్నికల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ చర్యలు సాగుతున్నాయి” అని ఆమె ఎక్స్?లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కును కాపాడాల్సిన సంస్థే, అదే హక్కును కాలరాస్తోందని ఆమె విమర్శించారు.

ఇటీవల కాలంలో ఎన్నికల కమిషన్ నిర్ణయాలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బెంగాల్?లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మమతా చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం అది కేంద్రంలోని అధికార పార్టీ ప్రభావానికి లోనైందన్న ఆరోపణలను మమతా మరింత బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా కమిషన్ వ్యవహరిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్!

జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి నిర్వహించే కార్యక్రమమని గుర్తు చేశారు. అలాంటి రోజునే ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె వ్యాఖ్యానించారు. మమతా వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. అయితే ఈ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, అలాగే ప్రతిపక్షాల మధ్య ఈ అంశంపై వాదనలు కొనసాగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మమతా చేసిన ఆరోపణలు రాబోయే ఎన్నికల ముందు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేసే అవకాశం ఉందని అంటున్నారు.

## బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వారు చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా పరిగణించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశ పూర్వకంగా, నిజమైన రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని తెలిపారు. బండి సంజరుకు పంపిన నోటీసులో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఆయన చేసిన ఆరోపణలను కేటీఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందనీ, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆయనపై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని తెలిపారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను కేటీఆర్ తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అరవింద్ చేసిన వ్యాఖ్యలు అక్షేపణీయమని పేర్కొన్నారు. తాను రాష్ట్ర అభివృద్ధికి, ఐటీ రంగ విస్తరణకు కృషి చేశానని తెలిపారు. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా అడ్డగోలుగా మాట్లాడడం రాజకీయ కక్ష సాధింపేనని తన తరఫు న్యాయవాదులు నోటీసులో వివరించారని పేర్కొన్నారు. ఈ ఇద్దరు ఎంపీలూ వారి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, తనకు బహిరంగంగా నిబంధనలు లేని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నోటీసు అందిన ఐదు రోజుల్లోగా స్పందించని పక్షంలో, సివిల్, క్రిమినల్ చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిత్వ హననానికి పాల్పడితే న్యాయపరంగా మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## విశ్వసనీయత కోల్పోతే ఇక మిగిలిదేమిటి?



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: స్వేచ్ఛ లేదా మానవ హక్కులను నిరాకరించడాన్ని సమర్థించుకోవడానికి న్యాయమూర్తులు ప్రయత్నిస్తున్నట్లుగా కనిపించరాదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వ్యాఖ్యానించారు. ‘మనం గనక మన విశ్వసనీయతను పోగొట్టుకున్నట్లైతే ఇక న్యాయ వ్యవస్థలో ఏమీ మిగలదు.’ అని ఆయన హెచ్చరించారు. ”న్యాయ వ్యవస్థ స్వేచ్ఛ అన్నది మన రాజ్యాంగంలోని మౌలికాంశం. అది చర్చలకు అతీతమైనది. ఎలాంటి వ్యయ ప్రయాసలకోర్చి అయినా ఆ స్వేచ్ఛను కాపాడుకోవడమన్నది న్యాయ వ్యవస్థ బాధ్యత. మనం విశ్వసనీయతను కోల్పోతే ఇక న్యాయవ్యవస్థలో ఏమీ మిగలదు. అది అక్కడ వుంటుంది, న్యాయమూర్తులు అక్కడ వుంటారు. కోర్టులు వుంటాయి, అవి తీర్పునిస్తాయి, కానీ దాని హృదయం, ఆత్మ అన్నీ ఆవిరైపోతాయి.” అని జస్టిస్ భుయాన్ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ శ్రీధరన్‌ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలంటూ సిఫార్సు చేయాలని గతేడాది అక్టోబరు 14న సుప్రీం కోర్టు కొలీజియం తీసుకున్న నిర్ణయాన్ని న్యాయమూర్తి పరోక్షంగా ప్రస్తావించారు. ప్రభుత్వ అభ్యర్ధన మేరకు చత్తీస్‌ఘడ్ హైకోర్టుకు బదులుగా అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయించారు. పున్ణపరిశీలించాలని ప్రభుత్వం కోరినందువల్లే కొలీజియం నిర్ణయం మార్చుకోవాల్సి వచ్చింది. అప్పటి చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవారు నేతృత్వంలో కొలీజియం అక్టోబరు 14న ఈ తీర్మానం చేసింది. స్వతంత్రంగా సాగాల్సిన ఈ ప్రక్రియ ప్రభుత్వ జోక్యంతో లేదా దాని ఆదేశాల మేరకు సాగిందని తెలుస్తోందని అన్నారు. దీన్ని నివారించాల్సి వుందని కానీ అలా జరగకపోవడం దురదృష్టకరమని జస్టిస్ భుయాన్ వ్యాఖ్యానించారు. పూనేలోని ఐఎల్ఎస్ లా కాలేజీలో పండిట్ జి.వి.పండిట్ స్మారకోపన్యాసంలో జస్టిస్ భుయాన్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## సింగరేణి స్కామ్ వెనుక సీఎం రేవంత్: హరీశ్ రావు




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ‘సైట్ విజిట్ సర్టిఫికెట్’ నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్‌ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు.

## విదేశాల్లో 70 మంది భారత ‘వాంటెడ్’ నిందితులు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నేరారోపణలు ఎదుర్కొంటున్నవారిలో ఎక్కువ మంది విదేశాలకు పారిపోయారు. 202425లో ఇలా దేశాన్ని వీడి విదేశాల్లో తలదాచుకుంటున్న ‘వాంటెడ్’ నిందితులు 70 మంది ఉన్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ శనివారం ఒక నివేదికలో తెలిపింది. అలాగే ఇతర దేశాలు వెతుకుతున్న 203 మంది ‘వాంటెడ్’ నిందితులు భారత్‌లో తలదాచుకుంటున్నట్లు పేర్కొంది. విదేశాల్లో పరారీలో ఉన్న మన దేశానికి చెందిన వారిని గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోందని తెలిపింది. గత రెండేళ్లలో (2024–25) ‘వాంటెడ్’ జాబితాలో ఉన్న వారిలో 70 మంది విదేశాల్లో ఉన్నట్లు ఇప్పటి వరకు గుర్తించామని హోంశాఖ పేర్కొంది. ‘వాంటెడ్’ జాబితాలో ఉన్న వారిలో 27 మంది గతేడాది విదేశాల నుంచి తిరిగి వచ్చారని వెల్లడించింది.

# పౌరులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన మార్గదర్శి......

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.......

కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం......



ఓటరు దినోత్సవంలో భాగంగా మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఎన్నికల్లో ఓటు హక్కును వినించుకుంటున్న వారిని అభినందించి ప్రశంస పత్రాలు అందజేసిన కలెక్టర్ అభిలాష అభినవ్



ఓటు హక్కు పై విద్యార్థులతో ప్రమాణం చేస్తున్న దృశ్యం



సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ అభిలాష అభినవ్



ఓటరు దినోత్సవం లో పాల్గొన్న అధికారులు విద్యార్థులు

నిర్మల్ జిల్లా జనవరి 25 అమృత తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, పిల్లలందరికీ చిన్ననాటి నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులకు, అధికారులకు, క్రమం తప్పకుండా పలు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లను, కలెక్టర్ సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరంతా సమాజానికి ఆదర్శమని కొనియాడారు ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని కలెక్టరేట్ ప్రాంగణంలో జెండాను ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వివో బిల్డింగ్ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి గ్రీన్‌లిసిగ్నల్

ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి,.



ప్రొసిడింగ్ కాపీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 25 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామం కు హైస్కూల్ యొక్క కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం10 లక్షల రూపాయలు, వివో బిల్డింగ్ నిర్మాణం కోసం 10 లక్షలు మరియు విట్టోలి తండా గ్రామంలో వివో బిల్లింగ్ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మొత్తం 30 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను ఈరోజు అందజేయడం జరిగింది నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,కి ముధోల్ మాజీ జి విట్టల్ రెడ్డి, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

ఈ కార్యక్రమంలో విట్టోలి సర్పంచ్ కాలేవర్ రుచిత దిగంబర్ ఉపసర్పంచ్ శివరాజ్ పటిల్, విట్టొలి తండా సర్పంచ్ కాంతారావు, ఉపసర్పంచ్ గజానంద్, మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి, బి నాగేష్ పాటిల్, మరియు దత్తు ఎమ్ శంకర్,గంగాధర్ ఉన్నారు.

# వాగ్దారి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

ఐక్యమత్యంతో అన్ని సాధించవచ్చు

నేను సర్కార్ బడి ఎమ్మెల్యేను

సూది నుంచి షెడ్డు వరకు అన్ని అందిస్తా

అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నెరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో కమిటిహాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలతో భూమి పూజ చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గుస్సాడీ దండోరా షెడ్డును ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. వాగ్ధారి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ఐక్య మత్యంతో అన్ని సాధించుకోవచ్చన్నారు. గ్రామానికి అవసరమైన సూది నుంచి షెడ్డు వరకు అన్ని అందిస్తానని అన్నారు. అర్హులైన పేదలకు కచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాదవ్ విజయ్, ఉప సర్పంచ్ సోయం లక్ష్మణ్ గార్లతో పాటు మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, మోట్టే కిరణ్, అబ్దుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు వేయకపోతే ప్రశ్నించే నైతికత కోల్పోతారు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



జ్యోతి ప్రజ్వల చేస్తున్న జిల్లా కలెక్టర్





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రలోభాలకు లోనై లేదా ఓటు వేయకుండా ఉంటే ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే నైతిక హక్కును కోల్పోతారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు అనేది ప్రతి పౌరుని ప్రాథమిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయకపోతే పాలకులను ప్రశ్నించే హక్కు నైతికంగా ఉండదని పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని, ఇలాంటి చర్యలను అరికట్టేందుకు అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు బ్యాలెట్ విధానంలో నిర్వహించబడతాయని, ప్రతి అర్హుడైన ఓటరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని, ప్రస్తుతం ఓటరు నమోదు ప్రక్రియ చాలా సులభంగా ఉ ందని తెలిపారు. అనంతరం ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు. సీనియర్ ఓటర్, నూతన ఓటర్ లను శాలువాలతో సత్కరించారు. అధికారులకు ప్రశంషా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి జిల్లా పరిషత్ సమావేశ మందిరం వరకు ఓటరు చైతన్య ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీఓ స్రవంతి, డీఎస్పీ జీవన్ రెడ్డి, డీఈఓ జాదవ్ గణేష్, డివైఎస్?ఓ జక్కుల శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

మిడ్జిల్ : అమృత్ తెలంగాణ:అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వ కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింబ్యా తండాలో ఇందిరమ్మ ఇల్లును సర్పంచ్ మనీ శంకర్ నాయక్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు పార్వతమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందన్నారు. అర్హులైన కుటుంబానికి పక్కా ఇల్లు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ఒక వరంగా మారిందని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి, తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో గీతాంజలి, హౌసింగ్ ఏఈ మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు ధర్మానాయక్, ఎడ్ల శంకర్ ముదిరాజ్, రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌస్, జహంగీర్, జహీర్, ఉ ప సర్పంచ్ శ్రీను నాయక్, మండల నాయకులు వెంకట శివప్రసాద్, కంచనపల్లి నరసింహ, బాబా, శ్రీకాంత్ నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 25: మెట్‌పల్లి పట్టణ 12వ వార్డుకు చెందిన సుద్దాల హారిక--రాజేశ్వర్ గౌడ్ తమ అనుచరులతో కలిసి సుమారు 120 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరికైన వారందరికీ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సాధించిన అపూర్వమైన ప్రగతిని వివరించారు. . రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్లు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారు.. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, మాట కాదు--పని చేసే పార్టీ అని పేర్కొంటూ, తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానం కాపాడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ



మెజారిటీతో గెలిపించి, మెట్‌పల్లి పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని కార్యకర్తలు, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ఓటుతోనే బంగారు భవిష్యత్తు: తహాశీల్దార్ స్వప్న

మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: దేశ భవిష్యత్తు ఓటు చేతులనే ఉంటుందని 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకొని నిజమైన నాయకులను ఎన్నుకొని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలని తహసిల్దార్ స్వప్న పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యార్థుల తోటి ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలలో ఓటున్న ప్రతి ఒక్కరు పాల్గొని ఓటు వేయాలని కోరారు. సర్పంచ్ శంకరు ముదిరాజ్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాల్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది రఘు, వెంకటయ్య, జాంగిర్. పర్వతాలు,

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి - ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్.

మైనర్ డ్రైవింగ్ చేయరాదు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్
డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు
“అరైవ్ అలైవ్” లో భాగంగా స్థానిక డైట్ కళాశాల మైదానంలో ముగ్గుల పోటీల నిర్వహణ.
విభిన్న రకాల ట్రాఫిక్ నియమ నిబంధనలతో ముగ్గుల పోటీలలో పాల్గొన్న యువతులు.
విజేతలుగా నిలిచిన మొదటి ఎనిమిది మందికి హెల్మెట్ బహుమతి ప్రశంస పత్రం అందజేత.
పాల్గొన్న 150 యువతులకు అతిధులచే ప్రశంసా పత్రాలు అందజేత.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ లాంటివి చేయకూడదని సూచనలు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక డైట్ కళాశాల మైదానంలో ట్రాఫిక్ అవగాహనతో కూడిన ముగ్గుల పోటీలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణనష్టం నివారించవచ్చని తెలిపారు. సెల్ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలను నడిపిన క్షణంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. తమకు తెలిసిన ప్రతి ఒక్క ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్ అనేది చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు తమ పిల్లలను వాహనాలు నడపనివ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల పూర్తి అయిన తర్వాత కూడా భద్రతా నియమాలు పాటిస్తే ప్రాణ నష్టాన్ని అరికట్టవచ్చని తెలిపారు. ముగ్గుల ద్వారా తెలిపిన నియమాలను తల్లిదండ్రులకు, తెలిసినవారికి, పదిమందికి తెలిపి ప్రమాదాలను నివారించాలన్నారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని, సెల్ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమని ప్రజలు గుర్తించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో యువతులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత అంశాలతో విభిన్న రకాల ముగ్గులను వేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి ఎనిమిది మందికి హెల్మెట్లు, ప్రశంసా పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న మొత్తం 150 మంది యువతులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ లాంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ఎస్ఐలు డి రాధిక, అశోక్, వన్ టౌన్ టూ, టౌన్ పోలీసు సిబ్బంది, ప్రజలు నాయకులు యువతులు ఔత్సాహకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సప్త వాహనాలపై ఊరేగిన స్వర్ణగిరిశుడు

యాదాద్రి:అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజు సప్త వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగిన శ్రీనివాసుడు. స్వర్ణగిరి దేవస్థానంలో రథ సప్తమి వేడుకలలో భాగంగా నేటి ఉదయం సుప్రభాత సేవ మొదలుకొని సప్త వాహనాలు సూర్య ప్రభా వాహనం , చిన్న శేష వాహనం , గజవాహనం , హనుమంత వాహనం , కల్పవృక్ష వాహనం , చంద్ర ప్రభావాహనం , గరుడ వాహనాలపై శ్రీదేవి భూదేవి సమేతంగా స్వర్ణగిరి శ్రీనివాసుడు ఆలయ పురవీధులలో వందలాది మంది భక్తుల గోవిందా నామాలను పటిస్తూ స్వామివారి పల్లకి సేవను మోసేందుకు అత్యంత ఉత్సాహాన్ని కనబరిచారు. రథసప్తమి వేడుకలలో చిన్నపిల్లలు కూచిపూడి భరతనాట్యం వంటి కార్యక్రమాలరతో ఆలయానికి విచ్చేసిన భక్తులను అలరించారు. మధ్యాహ్నం స్వామివారి నిత్యాన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు స్వామివారి నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి 8 గంటలకు స్వర్ణగిరి శ్రీనివాసుని దివ్య విమాన



రథోత్సవం పై అధిరోహింప జేసి ఆలయ మాడవీధులలో శోభాయమానంగా ఊరేగించారు.

# శాలివాహనులు రాజకీయంగా ఎదగాలి



ఆలేర్ రూరల్ :అమృత్ తెలంగాణ: శాలివాహనాలు ( కుమ్మరులు ) రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలని సంఘం మండల అధ్యక్షుడు గంగదారి సుదీర్?కుమార్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో శాలివాహన సంఘం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మర్లు విద్య, వైద్య రంగాల్లో పోటీ పడి ఎదుగుతున్న స్ఫూర్తితో అన్ని రాజకీయ పార్టీలో బలమైన శక్తిగా ఎదగాలని అన్నారు. కుమ్మర్ల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకోవాలని అన్నారు.సంఘం ఐక్యంగా ఉంటేనే మన హక్కుల సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, కోశాధికారి

కొరుటూరి బిక్షపతి, ఇస్తారి, బాలరాజు, నరసింహులు, ఉపేందర్, సత్తయ్య, సిద్ధులు, శ్రావణ్, రాజు, పరమేష్, సతీష్, సాగర్, గణేష్, భాస్కర్, ఆంజనేయులు, సాయికిరణ్, శ్రీనివాస్, బాలస్వామి, రవి, రవీందర్ సంఘం నాయకులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తా

అంబెడ్కర్ గారు కల్పించిన రిజర్వేషన్ తోనే ఎమ్మెల్యే అయ్యాను
దళితుల అభివృద్ధి కొరకు దళితబస్తీ, దళితబంధు పథకాలు అమలు చేసిన ఘనత కేసీది
సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఎమ్మెల్యేకు పూలతో స్వాగతం పలుకుతున్న చిన్నారులు



ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో మాల సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయి రూ. 10 లక్షలతో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. అంబెద్కర్ పౌరులకు కల్పించిన రిజర్వేషన్ మరియు ఓటు హక్కుతోనే ఈరోజు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. ఆనాడు బాబా సాహెబ్ అంబెద్కర్ దేశం గురించి ఆలోచించి రిజర్వేషన్లు, పౌరుల హక్కులు లేక ఏమైపోయేవాల్లమో అని అన్నారు. అందరం కలిసి డా. బాబా సాహెబ్ అంబెద్కర్ గారి ఆశయాలను సాదిద్దామని అన్నారు. వెనుకబడిన ఎస్సిలను అభివృద్ధి చేయాలనే ఆలోచనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దళితబస్తీ కింద 3 ఎకరాలు

మరియు దళితబంధు పథకంతో రూ. 10 లక్షలు సహాయం చేసి వారి అభివృద్ధికి తోడ్పాటునందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం సభ్యులు మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాదిగ మఠం పునర్నిర్మాణానికి కృషి



ఆలేరు :అమృత్ తెలంగాణ: మాదిగ మఠం పునర్నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆది రాష్ట్ర జాంబవ ధర్మ సమాజ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ, రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఏకు తిరుపతి అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో మాదిగ మఠం పున్నర్ నిర్మాణం కోసం మోత్కూర్ ఐలయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగ మఠం పునర్ నిర్మాణం మరియు జాంబవ ప్రతిష్టాపన కార్యక్రమాలు మార్చి 6 ,7, 8 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరవుతున్నారని అన్నారు. ఆది పురుష ధర్మ సమాజం మాదిగ,మాది ఉప కులాల సమగ్ర జ్ఞాన సంపాదనను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ ఆది పురాణాలు సామాజిక చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా సమాజాన్ని సంఘటితంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మాదిగ సమాజం ఆత్మగౌరవం ధైర్యం మానసిక వికాసంతో అభివృద్ధి సాధించే దిశగా ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత ముత్యాలు రావు, కోశాధికారి కప్పర చంద్రశేఖర్ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల నర్సింగరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగపూర్ యువసేన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామంలో నాగపూర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్?కు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గ్రామ సర్పంచ్ మాధవి దేవురావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారులి ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, గెలుపు ఓటములు ఆటలో సహజమని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు. యువత క్రీడలపై దృష్టి పెట్టి శారీరకంగా, మానసికంగా బలంగా ఎదగాలని సూచించారు

ఈ కార్యక్రమంలో స్థానిక నాగపూర్ సర్పంచ్ మాధవి దేవురావు,బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్,ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, అందూర్ సర్పంచ్ పృథ్వీరాజ్ నాగపూర్ ఉప సర్పంచ్ ప్రభాకర్,నాయకులు మెరుగు భోజన్న,ఉమేష్ జాదవ్,యండి సద్దాం తదితరులు పాల్గొన్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్

ఆదిలాబాద్: అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కటకం విద్యాసాగర్ రెడ్డి తెలంగాణ అనిశా (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుని పేరిట ఉన్న 8.35 ఎకరాల భూమికి సంబంధించిన సాదా బైనామా రిజిస్ట్రేషన్ దస్తావేజును ప్రాసెస్ చేసి పంపించేందుకు లంచం డిమాండ్ చేసిన విద్యాసాగర్ రెడ్డి, ఫిర్యాదుదారుని నుంచి రూ. 2,00,000/- లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సమాచారం అందుకున్న




వెంటనే అనిశా అధికారులు వలపన్నించి ఈ దాడిని విజయవంతంగా నిర్వహించారు.ఈ ఘటనతో తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి కలకలం రేగింది.నిందితుడిపై కేసు నమోదు చేసి,తదుపరి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# భారత రాజ్యాంగంలో ఓటు హక్కు విలువైనది : ఆర్డీవో

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: భారత రాజ్యాంగంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కే అనంతరెడ్డి తెలిపారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగం, ఓటు హక్కుపై విద్యార్థుల ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర దేశాలతో పోలిస్తే భారత రాజ్యాంగం ఎంతో ప్రజాస్వామ్య యుతంగా పని చేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికైన ప్రభుత్వం రెండు, మూడు రోజుల్లోనే అధికారం చేపడుతోందని గుర్తు చేశారు. కానీ ఇతర దేశాల్లో ఎన్నికలు పూర్తయి ఇప్పటికీ 600 రోజులు దాటిన ప్రభుత్వం అధికారాన్ని చేపట్టే లేదని తెలిపారు. అందుకు ఆ దేశాల్లో ప్రెసిడెంట్ పాలనే కారణమని గుర్తు చేశారు.




కానీ భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నిక చేసుకున్న ప్రభుత్వం వెంటనే అధికారం చేపడుతోందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని మించిన రాజ్యాంగం మరో దేశానికి లేదని గుర్తు చేశారు. ఈ తరుణంలో ఓటు హక్కును సద్వినిగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటును దుర్వినియోగం చేయొద్దన్నారు. విద్యార్థులు, మేధావులు ఓటు హక్కు వినియోగించుకోకపోవడం వల్ల నిజమైన నాయకుడు ఎన్నిక కాకుండా పోతాడని ఇది భారత రాజ్యాంగానికి ప్రమాదమని గుర్తు చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యత, 18ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో అవసరం అన్నారు.

సర్పంచు, ఎంపీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోను యువతనే కీలకపాత్ర పోషించాలని తెలిపారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే బిఎల్వోల ఆధ్వర్యంలో విచారణ చేసి ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కంకణ బదులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మంచాల, యాచారం తహసిల్దార్లు సునీతా రెడ్డి, ప్రసాద్ రావు, అయ్యప్ప, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# 8 మంది మావోయిస్టుల లొంగుబాటు



గోదావరిఖని :అమృత్ తెలంగాణ: ఎనిమిది మంది మావోయిస్టులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులున్నారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ మాట్లాడుతూ.. ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని కోరారు. మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్టయితే, తెలంగాణ ప్రభుత్వం పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. లొంగిపోయిన సభ్యులకు ప్రభుత్వం తరపున అన్ని ప్రతిఫలాలనూ అందజేయడానికి రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తోందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటోందని, మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు. అజ్ఞాతంలో ఉన్న ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరారు. లొంగిపోయిన వారిలో వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీకాంత్ (మావోయిస్టు కొరియర్), పొడియం కాములు (మిలీషియా కమాండర్), ముడియం జోగ (సాంస్కృతిక ప్రచార కార్యకర్త),

కుంజం లక్కె (పార్టీ మెంబర్), మోడం భీమ (మిలీషియా సభ్యుడు), కుంజం ఉంగా (జీఏడీ కమాండర్), ముడికం సుక్రం (మిలీషియా సభ్యుడు), ముడియం మంగు (మిలీషియా సభ్యుడు) ఉన్నారు. కాగా, ఇందులో శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ వ్యక్తి. మిగిలిన వాళ్ళందరూ ఛతీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధి గంపుర్ గ్రామస్తులు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఎఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్‌పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ఐ శేఖర్, ఆర్ఎస్ఐలు వెంకట్, శివ పాల్గొన్నారు.

# ఓటుతోనే దేశ తలరాత మారుతుంది: సర్పంచ్

వీర్నపల్లి :అమృత్ తెలంగాణ: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది సామాన్యుడి చేతిలో ఉన్న గొప్ప ఆయుధమని, దాని ద్వారా మన దేశ భవిష్యత్తును, మన తలరాతను మనమే మార్చుకోవచ్చని వీర్నపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటర్ల ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు బాధ్యతగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటును అమ్ముకోవడం నేరమని,




ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారానే దేశంలో మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ జక్కుల నరేష్, ఏ ఎం సి వైస్ చైర్మన్ లక్ష్మణ్,వార్డు సభ్యులు భగవంతం,సంజీవ్ ,గోరె మీయా,నవీన్, బి అర్ ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు కళా,గ్రామపెద్దలు గడ్డం దేవయ్య, లింబాద్రి,ఎల్లం, తిరుపతి, దేవయ్య శేఖర్,నారాయణ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

రామగిరి : అమృత్ తెలంగాణ:సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-2లో ఎస్ఈ గా పనిచేస్తున్న కన్నా కిషన్ కుమార్ తల్లి గర్రెపల్లి మాజీ సర్పంచ్ కన్నా ఈశ్వరమ్మ దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన ఆర్జీ-3 ఉ ఏపీఏ ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎల్లంకి రామారావు, రెసిడెన్షియల్ కంపెనీ సభ్యులు బత్తుల రమేష్, వర్కమెన్ ఇన్స్పెక్టర్ మహేష్కి వెంకటేశం ఉన్నారు.

# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించదదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

# జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..

సెకండ్ మూవీగా ఫీ మేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధఢక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బాలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో గుర్తింపు తీసుకురాలేదు. అయితే



తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.

# డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్


ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది.



దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.




# వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com